పన్నుల వసూలు ముమ్మరం

- తిప్పర్తి మండలంలో 69శాతం వసూలు
- 26 పంచాయతీల్లో రూ.48,28,230 లక్షలు వసూలు చేయాలని లక్ష్యం
- రామలింగాలగూడెంలో 100శాతం వసూలు

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో 26 గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను వసూళ్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు రూ.32,21,636(69 శాతం) వసూలు కాగా, ఇంకా రూ.15,06,513 బకాయిలు రావాల్సి ఉంది. రూ.48,28,230 లక్షల ఇంటి పన్నులను వసూలు చేయాలని మండల అధికార యంత్రాంగం లక్ష్యంగా పెట్టుకుంది. లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది కృషిచేస్తున్నారు. గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు ఇంటి పన్ను ఆదాయం మరింత ఊతమివ్వనుంది.

లక్ష్యాన్ని పూర్తి చేసే పనిలో..

మండలంలో 26 గ్రామ పంచాతీలు ఉన్నాయి. రామలింగాలగూడెంలో 100వంద శాతమై మిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. సోమోరిగూడెం, ఆరెగూడెం, ఎర్రగడ్డలగూడెం గ్రామాల్లో 90శాతం పైగా పన్ను వసూలు చేశారు. మిగతా గ్రామాల్లో ఇంకా పూర్తి స్థాయిలో పన్నులు వసూలు కావాల్సి ఉంది. ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు లక్ష్యాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. వ్యవసాయ భూములను ధరణి చట్టం ద్వారా క్రమబద్ధీకరించిన తర్వాత 2019వ సంవత్సరంలో అన్ని గ్రామాల్లోని నాన్ అగ్రికల్చర్ ప్రాపర్టీ బుకింగ్ (ఎన్‌పీబీ) ద్వారా వ్యవసాయేతర భూములను గుర్తించాలని ఆదేశాలు జారీ చేసింది. తక్కువగా సమయం ఉండడంతో ఇంటి వివరాల నమోదులో కొంత మేర తప్పులు జరిగాయి. ప్రస్తుతం ఉన్న రికార్డు ప్రకారం అందులో శిథిలమైన ఇళ్లు, భాగ మార్పిడి వివరాలు నమోదు కాలేదు. దీంతో పన్నుల వసూలులో జాప్యానికి కారణమౌతుందని సిబ్బంది పేర్కొంటున్నారు.



రామలింగాలగూడెం గ్రామ పంచాయతీ భవనం

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



అన్ని గ్రామాల్లో పన్నులు వసూలు అయ్యేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. రామలింగాలగూడెంలో వంద శాతం పన్ను వసూలు కాగా, మూడు గ్రామాల్లో 90శాతం పైకా వసూలైంది. మిగతా గ్రామాల్లో 70శాతానికి పైగా వసూలు చేశాం. పన్నులు కట్టడం వల్ల గ్రామ అభివృద్ధికి దోహదపడుతుంది. అనుకున్న లక్ష్యం పూర్తి చేసి ఆదర్శ మండలంగా నిలుస్తాం.

– సీహెచ్. జానయ్య, ఎంపీఓ

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో యువజన నాయకుడు వీరమళ్ల లోకేష్, లెంకలపల్లి మాజీ ఎంపీటీసీ అయితగోని రేణుకవెంకటయ్య, మండల నాయకులు మాస చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన పలు పార్టీ నాయకులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు. మునుగోడు నియోజకవర్గంతో పాటు రాష్ట్ర పాలన ప్రజలకు నచ్చి పార్టీలో చేరుతున్నారని అన్నారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ అహర్నిషలు కృషి చేస్తుందన్నారు. అనంతరం రాజాపేటతండాలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ నవగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, డీసీసీ ఉపాధ్యక్షుడు మేకల జగన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేతరి యాదయ్య, బీమానాయక్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్‌రెడ్డి, వెంకటంపేట బాలయ్య, ఎలిమినేటి సత్తిరెడ్డి, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, జమ్ముల వెంకటేష్‌గౌడ్, పగడాల యాదయ్య, వెనమల్ల నర్సింహ, దామెర సత్తయ్య, వర్కాల వెంకటేష్, సిరిపంగి శ్రీను, దామెర పాపయ్య, మాదగోని శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

క్లుప్తంగా

గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో వంటగ్యాస్ వినియోగదారుల నుంచి తనిఖీల పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న చిట్యాలలోని బాలాజీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం నాయకులు శనివారం డిప్యూటీ తహసీల్దార్ రాగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, వినియోగదారులు మాట్లాడుతూ.. గ్యాస్ సిలిండర్ల తనిఖీల పేరుతో ఇంటికి రూ.230 చొప్పున గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు వసూలు చేస్తున్నారని, తనిఖీల పేరుతో ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఏజెన్సీ వారిని ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పడం లేదని వారు తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, మండల కమిటీ సభ్యుడు కత్తుల లింగస్వామి, గుండ్రాంపల్లి గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు. నిబంధనల ప్రకారం గ్యాస్ సిలిండర్ల తనిఖీలను చేపట్టి రుసుము వసూలు చేసినట్లు చిట్యాల బాలాజీ గ్యాస్ ఏజెన్సీ కార్యాలయ మేనేజర్ శ్రీను వివరణ ఇచ్చారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం


పూజలు చేస్తున్న నాయకులు


మర్రిగూడ : మండలంలోని రాజాపేటతండా పరిధిలో గల పద్మశాలి కాలనీలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ, నవగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం పలువురు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్ఎస్ మండల నాయకులు చెరుకు శ్రీరాములుగౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అనంత రాజుగౌడ్, మాజీ ఎంపీటీసీ రమావత్ బీమానాయక్, మునగాల అంతిరెడ్డి, అయిలి నర్సింహ, రాపోలు యాదగిరి, జంపాల జయప్రకాశ్, చెరుపల్లి ఈశ్వర్, కుక్కల నరసింహ, చెరుపల్లి శంకర్, కుక్కల మహేందర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌కు ఈవీఎంల తరలింపు


చండూరులో స్ట్రాంగ్‌రూమ్ వద్ద భద్రతా సిబ్బంది, అధికారులు

చండూరు: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ జిల్లా కేంద్రం నుంచి మునుగోడు నియోజవర్గానికి గాను ఈవీఎంలు, వీవీప్యాట్లను అధికారులు శనివారం మండల కేంద్రానికి తరలించారు. మండల కేంద్రంలోని డాన్ బోస్కో కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోలీసు అధికారుల సమక్షంలో భద్రపరచి ఐటీబీపీ ఫోర్స్ సిబ్బందికి సేఫ్ కస్టడీకి అప్పగించారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలు

నల్లగొండ : మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కతాల్‌గూడకు చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు శనివారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఊబిది యాదయ్య, నరసింహ, సాంబెల్, శంకర్, శివ, వెంకటేష్, పి.శివ ఉన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ దండంపల్లి వెంకన్న, కంచర్ల కుంట్ల వెంకటరెడ్డి, దాసరి శంకర్, దాసరి విజయ్, దండంపల్లి పరశురాం పాల్గొన్నారు.

యువతి అదృశ్యం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలో శనివారం యువతి అదృశ్యమైంది. సర్వారం గ్రామానికి చెందిన జాల శ్రీలతకు వివాహం నిశ్చయమైంది. ఈనెల 24న వివాహం జరగాల్సి ఉంది. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో చెప్పకుండా వెళ్లింది. సాయంత్రం వరకూ ఇంటికి రాలేదు. తండ్రి మీనయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తిప్పర్తి ఎస్ఐ రాజు తెలిపారు.

అర్హులు ఓటు హక్కును వినియోగించుకోవాలి

నార్కట్‌పల్లి : అర్హులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు అన్నారు. శనివారం స్థానిక కామినేని మెడికల్ కాలేజీ సెమినార్ హాల్‌లో నిర్వహించిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఓటర్లు బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎక్కువ శాతం ఓటింగ్‌లో పాల్గొంటున్నారని, పట్టణ ప్రాంతాలలో చదువుకున్న వారు కొంతమంది ఓటుకు దూరంగా ఉండటంతో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థులు వందశాతం ఓటింగ్‌లో పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, కామినేని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ రంగారావు, పీఆర్ఓ కిరణ్, సందీప్, ఆజ్మత్ తదితరులు ఉన్నారు.


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కేశవులు

కష్టపడి చదివితేనే సమాజంలో గుర్తింపు



మాట్లాడుతున్న మాజీ ఐఏఎస్ బాలలత

- సీఎస్‌సీ అకాడమీ నిర్వాహకురాలు, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత

చిట్యాల : విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకుంటేనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని, చిన్ననాటి నుంచే జీవిత లక్ష్యాలను ఏర్పరుచుకోని క్రమశిక్షణతో ముందుకు సాగితే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని సీఎస్‌సీ అకాడమీ నిర్వాహకురాలు, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత అన్నారు. శనివారం రాత్రి పట్టణంలోని కేటీఎస్ స్కూల్‌లో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలతో కూడిన విద్యను నేర్పించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన పలువురు విద్యార్థులకు ఆమె బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బొడ్డు యాదగిరి గౌడ్, డైరెక్టర్ కెన్నబోయిన శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార రథం ప్రారంభం

నల్లగొండ టూటౌన్ : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో శనివారం బీఆర్ఎస్ ప్రచార రథాలను నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి నల్లగొండ ఎంపీగా భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, దేప వెంకట్‌రెడ్డి, నారబోయిన భిక్షం, పుట్ట కోటయ్య, సింగం రామ్మోహన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం

నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ పట్టణంలోని వీటీకాలనీలో తిప్పర్తి, మాడుగులపల్లి మండలాల ముఖ్య నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. సమావేశంలో నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, సీనియర్ నేత కటికం సత్తయ్యగౌడ్, తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న తిప్పన విజయసింహారెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి

బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

కేతేపల్లి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆపార్టీ నాయకులు శనివారం మండలంలోని చెరుకుపల్లి, ఇప్పలగూడెం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయా గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ గోపి, నాయకులు పగిళ్ల దామోదర్, మంటిపల్లి మల్లేష్, టి.నర్సింహాచారి, కె.ఉపేందర్, పులుసు రాజు, పీబీ నాగరాజు, లింగాల భరత్, నాగార్జున్, కోళ్ల సందీప్, అంజయ్య, మొలకల లింగయ్య, మేకల సన్నీ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

ఎన్‌సీసీలో ఎన్‌జీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

రామగిరి (నల్లగొండ) : పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం విడుదలైన ఎన్‌సీసీ బీ,సీ సర్టిఫికెట్ పరీక్ష ఫలితాల్లో ప్రభంజనం సృష్టించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ చిలుముల సుధాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీ సర్టిఫికెట్ పరీక్షకు 49మంది హాజరుకాగా 42మంది, బీ సర్టిఫికెట్ పరీక్షకు 34మంది హాజరుకాగా 31మంది ప్రతిభకనబర్చినట్లు తెలిపారు. ఈ సర్టిఫికెట్లు విద్యార్థులకు పోలీస్ ఉద్యోగాల ఎంపికలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించారు.


ఉత్తీర్ణులైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ సుధాకర్

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల : కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం రాత్రి పట్టణంలో ఆయన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడారు. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. గల్లీ నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనే ఉంటేనే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతాయన్నారు. తనను గెలిపిస్తే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, డీసీసీ ఉపాధ్యక్షుడు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ పందిరి శ్రీనువాసులు, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, మారగోని అంజనేయులు, ఎస్‌కె.ఇబ్రహీం, ఆవుల యాదయ్య, పాల శివ తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

పదేళ్ల అధికారంలో బీజేపీ చేసిందేమీలేదు

నార్కట్‌పల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేళ్ల పాటు అధికారంలో ఉండి తెలంగాణకు చేసిన అభివృద్ధి ఏమీలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం నల్లగొండ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఏ విధంగా గెలిపించారో పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అదే మెజార్టీతో గెలిపించాలని కోరారు. కోమటిరెడ్డి బ్రదర్స్ చేస్తున్న సేవలు, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బత్తుల ఊషయ్యగౌడ్, రాష్ట్ర నాయకుడు అలుగుబెల్లి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పబ్బతిరెడ్డి వెంకట్‌రెడ్డి, బండా సాగర్‌రెడ్డి, సట్టు సత్తయ్య, పాశం శ్రీనివాస్‌రెడ్డి, జెర్రిపోతుల భరత్, నేతగాని కృష్ణ, జి.శశిధర్‌రెడ్డి, మల్లేశం, గడ్డం పశుపతి, దార యాదయ్య, సత్యనారాయణ, సమద్ నాయకులు తదితరులున్నారు.


నార్కట్‌పల్లి : కటింగ్ చేస్తూ ఓటు అభ్యర్థిస్తున్న ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

ఘనంగా చిరుమర్తి జన్మదిన వేడుకలు


నార్కట్‌పల్లి : కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య పాల్గొన్న జెడ్పీ చైర్మన్, తదితరులు

నకిరేకల్ : పట్టణంలోమాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కేక్‌ను మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, నాయకులు పల్రెడ్డి మహిందర్‌రెడ్డి, సోమ యాదగిరి, పెండెం సదానందం, యానాల లింగారెడ్డి, పల్లె విజయ్, రాచకొండ సునీల్, రాచకొండ వెంకన్నగౌడ్, దైద పరమేషం, చౌగోని శంకర్, పోతుల రవి, చౌగోని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నివాసంలో జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డితో కలసి చిరుమర్తి కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, వాజిద్‌అలీ, బొక్క కనకమ్మ భూపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ కొండూరు శంకర్, మాజీ సర్పంచ్‌లు మల్గ బాలకృష్ణ, సతీష్, మేడి పుష్పలతశంకర్, నాయకులు పసునూరి శ్రీను, దోసపాటి విష్ణు, రవి, మల్లేషం, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

సాలయ్య మృతికి నివాళి

నకిరేకల్ : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు కొత్తపల్లి సాలయ్య (45) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని టీపీసీసీ నేత దైద రవీందర్ సందర్శించి నివాళులర్పించారు. పార్టీ జెండాను మృతదేహంపై కప్పి రూ.5వేలు దహన సంస్కారాల నిమిత్తం అందజేశారు. నివాళులర్పించిన వారిలో రంగారెడ్డి, సైదులు, సత్తయ్య, ప్రభాకర్ ఉన్నారు.

ఓటమి భయంతోనే చామలపై అసత్య ఆరోపణలు

శాలిగౌరారం : భువనగిరి పార్లమెంట్ స్థానంలో ఓటమి భయంతోనే కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ మండల నాయకుడు బండపల్లి కొమరయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ధనుంజయ్య, లక్ష్మారెడ్డి, వడ్లకొండ పరమేష్, ననుబోతు అంజయ్య, నర్సింహ, మహేష్, వీరస్వామి, అనిల్, హరినాగరాజు, శంకర్, వెంకన్న, అవిలయ్య, నరహరి పాల్గొన్నారు.

పార్టీ మారింది అధికార దాహానికే

మర్రిగూడ : బీఆర్ఎస్ పార్టీలో పదవులు పొంది మరో పార్టీకి మారింది అధికార దాహానికేనని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, మాజీ ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని వీడుతున్న వారు చేసిన తప్పులను కప్పి పుచ్చుకోవడానికే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆరోపించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ అనంతరాజుగౌడ్, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, బచ్చు రామకృష్ణ, యాదయ్య, నర్సింహ, వెంకటరమణరెడ్డి, యాదయ్య, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

నల్లగొండ రూరల్ : మహనీయుల జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని మహాత్మాగాంధీ యూనివర్సిటీ వీసీ గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంజీయూలో మహాత్మా జ్యోతిరావు పూలే, జగ్జీవన్ రామ్, అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అసమానతలపై అక్షరాలతో పోరాటం చేసి ప్రజలను చైతన్యవంతం చేసిన మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. దేశ రూపురేఖలు మార్చగలిగే శక్తి యువతలో ఉందన్నారు. రాజ్యాంగం అందించిన ఫలాలు అందుకుని దేశ అభివృద్ధికి పాటు పడాలన్నారు. కార్యక్రమంలో రామన్నపేట డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ బెల్లి యాదయ్య, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ మద్దిలేటి, రిజిస్ట్రార్ రవి, అంజిరెడ్డి, ప్రేమ్‌సాగర్, అరుణప్రియ, రామచంద్రగౌడ్, లక్ష్మల మధు, శేఖర్, సైదులు, సత్తిరెడ్డి, నర్సింహ, రమేష్, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై ఇల్లు దగ్ధం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలం గడ్డికొండారం గ్రామంలో శనివారం ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై ఇల్లు దగ్ధమైంది. కంచర్ల లక్ష్మి అనే మహిళ వంట చేస్తుండగా గ్యాస్ లీకై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో ఆమె బయటకు పరుగెత్తింది. ఇంట్లోని సామగ్రి పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.3లక్షల ఆస్తినష్టం జరిగినట్లు రెవెన్యూ అధికారులు అంచనా వేశారు.

సమ్మర్‌లో కూల్‌గా..

ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇలాంటి తరుణంలో నల్లగొండ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్‌పూలు ప్రారంభం కావడంతో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం చిన్నారులు, వారి తల్లిదండ్రుల సందడి నెలకొంది. చిన్నపిల్లలు ట్యూబులు, ప్లాస్టిక్ సీసాలు, ఇతర పరికరాలతో ఈత నేర్చుకుంటూ సరదాగా గడుపుతున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందుతున్నారు.

–సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ





